107514

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. M. 45 — హైదరాబాదు-దక్కన్. — REGISTERED No. M. 2135

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర శ్రావణ బ॥ ౫ బుధవారము. (౧౭ ఆగస్టు ౧౯౨౭) { సంచిక [illegible]

హిందూస్థాన నాగరికత

[బర్నార్డుషా అనునతడు జగద్విఖ్యాతాంగ్ల గ్రంథకర్త. ఇతని వ్రాతలు, భావములు, తెలివిగా విపరీతముగా దోచినను ఆలోచనీయములుగా నుండును. ఆధునికాంగ్ల వాఙ్మయములో నగ్రేసరులలో నితడొక్కడు. విలియం ఆర్చర్ అను నతడొక గ్రంథకర్త. కొన్ని నాటకములు వ్రాసినాడు. వానియుపోద్ఘాతము బర్నార్డుషా గారు వ్రాయుచు హిందూస్థాన నాగరికతా విషయమై కొంత అప్రస్తుత ప్రసంగములు గావించినారు. వానిని రామానంద చటర్జీ గారు ఖండించినారు. ఆవిషయము లిక్కడ నుదాహరించెదము. రామానంద చటర్జీ గారు "మాడర్న్ రెవ్యూ" సంపాదకులు. విమర్శక శిఖామణులు. "మురారే స్తృతీయః పంథాః" అనునట్లు వీరి విమర్శన యితరుల దానివలె గాక చాల బోధప్రదముగ శాస్త్రీయముగా నిష్పక్షపాతముగా నుండును]. (గో. సం)

ఆర్చరు హిందూస్థాన విషయమై వినిన వార్తలను బట్టి హిందూస్థానమునకు వచ్చియు రాకయు మనుచే మన దేశీయుల అనాగరికపు పశుబలుల నిచ్చుటయు, విగ్రహ పూజలు చేయుటయు, ముక్కులకు యథేచ్ఛముగా నాభరణముల నుంచుటయు, [illegible] నాడు. అర్చరు కొద్ది కాలములో [illegible] యనుభవ మెంతటిది? అతని మ్యాభిప్రాయము విలువ యెంత?

దేవాలయములో బలులిచ్చినంత నే మనము అనాగరికులమా? క్రైస్తవ క్రీస్తువుల కాలమున జరూసలేములో మహాయాజకులును, ఏసు క్రీస్తుకూడ, బలులిచ్చిరి కదా! వారి నేమనవలయును? మరియు పశుహింసకు హిందూస్థానములో నత్యధికముగా జరుగుచున్న దాని కన్న నెక్కువ భాగమైన ఇంగ్లాండులో హిందూస్థాన మంతటికంటె యెక్కువ జరుగుచున్నది. ఇంగ్లండు, కోటికోట్ల హింసవు వధయును జేసి హింసకన్న యెక్కువ హింసయును తక్కువ మాంసమే కల హిందూస్థానములోని తెల్లవారలు హింస చేయుచున్నారు. హింసకు దేవాలయమైన నేమి, కటికవాని యింటనైన నేమి — రెంటి ఫలిత మొకటే!

అయితే మేము క్రైస్తవుల మని చెప్పి హింసింపము మందురేమో. ఇచ్చట అన్యమతుల కిచ్చునట్టి మేకల బలులిచ్చుచున్నవి. సుప్రసిద్ధ క్షేత్రము లందు నేటికిని దేవతాలయములందు పశువధ జరుగను. మరి పాశ్చాత్య దేశములలో — పశువధ యటుండనిండు — మనుష్యవధ (ఖూని) చేయుటకై దేవాలయములో పూజలు చేయబడును న్యాయమా, అన్యాయమో యుద్ధము ప్రారంభమైన వెంటనే, ప్రతి క్రైస్తవ రాజ్యమందును దేవాలయములందు తమ దేశపు సైన్యములు ఇతరదేశ సైన్యముల బాగుగా చంపగలుగుటకై పూజలు జరుగును మరియు జయమైన పిమ్మట, శత్రువులను బాగుగా వధ చేసినందుకు దేవునికి కృతజ్ఞతా పూజ (Thanksgiving.) జరుగును.

"మస్తు" మాంత్రికులు మన దేశమందు పూర్వము ఖూని, లూటీ చేయుటకు పోవుటకు ముందు కాళీ మాతను పూజించి వెళ్లుచుండిరి వీరికిని అభినవ థగ్గు లైనట్టియు "నవనాగరిక" పాశ్చాత్య మతభీమానులకును భేదమేమి?

స్త్రీలు ముక్కులపై ఆభరణములు ధరించుట విశేషపు అనాగరికతయని మేము పలువురు ముక్కు పుడకలవారిని చూచినారము. చాల అందముగా నుండిరి. అట్లుండగ ముక్కుపై సొమ్ములుంచుకొనుట యాచారము కాదు. ప్రాగ్భూహిందూ శిల్పములందును, ప్రాచ్య ముద్రికలను నాణెముల చిత్రములు బ్రస్తుతము యొక్క ప్రశ్న. ముక్కు కాడినదేమి, చెవులు బొడిచిన నేమి. ఒకటి మోటైన ఇంకొకటి కాదో? తెల్ల దొరసానులు చెవులలో సొమ్ములు ధరించిన మోటు కాదు కాబోలు!

"షా" గారు కేవలా నీలిమ గురించి పోయపడి నారు. పడవలసినదే కాని తా మేమైన మిగిలి పోయినారా? పాశ్చాత్యులలో నిప్పటికి యేగ్యాటు అయిన "సిన్యసాధువు" వేస్తుకొనరా?

విగ్రహారాధనకూడ నవనాగరికతా సూచనయే. అబేన క్రైస్తవులకూడ జంగ్లీ లే! యూరప్పులోని ౨౪ కోట్ల క్రైస్తవులలో ౧౭ కోట్ల "కాథలిక్కు లు" బొమ్మలను పూజించుచున్నారు. అమెరికాలోని ౧౮ కోట్ల విగ్రహారాధన నిరసనప్రబుద్ధులగు క్రైస్తవులలో ౭ కోట్ల విగ్రహములు బూజించుచున్నారు.

ప్రతిదిన కారము మనకు నాగరికత నేర్పించ వచ్చిన వారుండి శరీరములేదని "షా" గారు అన్యాయ దేశముగా మన మనాగరికులమనియు, తెల్లవారలు మనలను సుధరించుచున్నారని సూచించిరి. నూరు సంవత్సరముల క్రింద "మన్రో" యను ప్రభువు ఇట్లు చెప్పెను. "నాగరికత యను వ్యాపారపు సరుకైన మన్నియూ మరిమరియు విశేషముగా హిందూస్థానము నుండి దిగుమతి చేసికొనవలెనని యెన్నడు "అనగా" వీరి యభిప్రాయమున మన మింగ్లీషు వారికన్న యెన్నియో రెట్లు నాగరికులము! అట్టిచో షా గారి యభిప్రాయ మేమి? మన మీవారలు వచ్చినపిమ్మట అనాగరికులము అయితిమా యేమి?

"సతీ" లేక "సహగమనము" హిందూస్థానమందుండె కాని మనవారి కాలమున ఎన్నడో యేమూలనో, యేకాస్త్రాధారము లేక యుండిన దాని కై నేను మనయుత్తర వాదులము సమూలముగా నిరూపించ కొనసాగించుచున్న క్రైస్తవ దాస్యముయుండును జెప్పిన (సెహంషేత్ర విలుప పూర్వముకై) సమయముగ చేరిన వారిని క్రీస్తు మతస్థులు అగ్నిలో పొర వేసిన కాల్చలేదా! మరియు నేడు అమెరికాలో తెల్లవారు, నల్లవారిని నిర్గోపుల కాల్చుట లేదా? (Lynching)

పాశ్చాత్యులే దేశమందైనను అని వాదింపరా! పూర్వము హిందువుల్లు చేసిరా? వారిచ్చటి కేగినను నాగరికత, విజ్ఞాన ప్రబోధము కలుగుచు వచ్చెను. బర్మా, జావా, సైయాము. కాంబోడియా, అనాము, సుమిత్రా, బలి, మున్నగు దీవులలో మా పూర్వుల శిల్పము లింకను మానవతకు సాక్ష్య మిచ్చుచున్నవి. టిబెట్టు, కొరియా, చీనా, జపాను, మొదలగునవి విజ్ఞానప్రభమునకు సెబ్బగా ఒప్పుకొను చున్నవి.

ఇట్టి వ్రాతలవలన "షా" గారి హిందూస్థాన విషయమైన యజ్ఞానము ప్రకటిత మయ్యెను.

(మాడర్న్ రెవ్యూ)

ఆర్మేనియా హిందువులు

ఆర్మేనియాయందలి హిందువుల గూర్చి నాలుగవ శతాబ్దమున నివసించియున్న జెనాబ్ (Zenob) అనువాడు వ్రాసియున్నాడు. ఇతడు సెంటుగ్రెగొరి (Gregory) యొక్క శిష్యుడు. ఇతడు ఆర్మేనియాలోని టారన్ (Taron) రాష్ట్ర చరిత్ర వ్రాసియున్నాడు. ఇంతకు రెండు శతాబ్దముల ముందే నాలుగవ శతాబ్దము నందున్న హిందువుల అధివాసము గూర్చి వ్రాసియున్నాడు. [illegible] ఎప్పుడు స్థాపింపబడినదో తెలియుటలేదు. [illegible] రాజులగు గిసానె, డెమెటర్, అనువారు [illegible] ను జయించుటకై [illegible] రాజును [illegible] స్వదేశము విడిచి ఆర్మేనియా దేశమున జేరిరని జెనాబు వ్రాయుచున్నాడు. క్రీ.పూ. ౧౪౯ నుండి క్రీ.శ. ౪౨౮ వరకు ఆర్మేనియా పాలించుచున్న అర్సాసిడే Arsacidae వంశపు రాజగు వాలార్సాసస్ (Valarsaces) వీరిని ఆదరించి గౌరవించెను. వీరికి టారన్ రాష్ట్రము నొసంగెను. వీరట వెషప్ (Veshap) అను పట్టణము నిర్మించిరి. వెషప్ అనగా ఆర్మేనియా భాషలో పెద్దసర్పము. అందుచే వీరు నాగవంశము వారని చరిత్రకారుల [illegible]. అష్టిషాట్ (Ashtishat) అను నగరమునకు బోయి ఆర్మేనియా దేశీయుల దేవాలయములను గాంచి తాము స్వదేశమున పూజించుచుండిన దేవతా విగ్రహములు [illegible] గొప్ప గొప్ప దేవాలయమును నిర్మించిరి. వీరు పదిహేను సంవత్సరములు [illegible] ఆర్మేనియా రాజు వీరిని శిరచ్ఛేదము గావించెను. దీని కారణము చరిత్రకారులు వ్రాయుటలేదు. ఇచట వీరు [illegible] ఏమో?

వీరికి ముగ్గురు కొమారులుండిరి. కౌర్సు (Kaurs) మెఘటెస్ (Meghtes) హోరెయన్ (Horean) అనువారు. ఆర్మేనియా రాజు వీరికి టారన్ రాష్ట్రము నొసంగెను. కౌర్సు ఒక పట్టణము గట్టి దానికి తన పేరు పెట్టెను. మెఘటెస్ మెఘటే పట్టణమును, హోరెయన్ హోరెయన్ పట్టణమును కట్టించెను.

వీరికి పట్టణములు దివ్యముగ నిర్మింపబడెను. అందుచే [illegible] బయల్దేరెను. [illegible] ఖరాఖ్ (Kharakh) పర్వతము [illegible] ప్రదేశము [illegible] పట్టణము [illegible] విగ్రహములు స్థాపించి దేవాలయము [illegible]. ఈ విగ్రహములు ఇత్తడితో చేయబడెను. ఒకటి ౧౨ అడుగులును, రెండవది ౧౫ అడుగులును. [illegible] భోగముల ననుభవించిరి.

క్రీ.శ. ౩౦౧ లో గ్రెగొరి [illegible] ఆర్మేనియా దేశమున ప్రచారము చేయుచుండెను. ఆ దేశపు రాజు క్రైస్తవ మతావలంబి యాయెను. అందుచే ఆర్మేనియాలోని హిందూ విగ్రహములన్నియు ధ్వంసము చేయుటకు [illegible] గ్రెగొరి [illegible] డెమెటర్ దేవాలయములు భూమట్టముగా చేయబడెను. విగ్రహములు [illegible] చేయబడెను. పూజారులు చంపబడిరి. [illegible] జనులు [illegible]. [illegible] దేవాలయము [illegible] స్థలమున [illegible] క్రైస్తవ దేవాలయమును [illegible] నిర్మించెను. [illegible] సెంట్ కార్పియట్ అఫ్ మూసా (st carpiet of moosah) అను పేర ప్రసిద్ధి నొందియున్నది. ఇప్పటికిని [illegible] ఆర్మేనియా దేశీయులు [illegible] పవిత్ర స్థలముగా యాత్ర చేయుదురు.

స్యూమస్ (Siumes) వంశమునకు జెందిన రాజు హిందువుల పట్టణమగు కౌర్సు (Kours) కు [illegible] క్రైస్తవ మతము స్వీకరింపుమని హిందువుల ప్రోత్సహించెను. [illegible] అయజాసన్ (Ayzasan) [illegible] (Baptized) [illegible] ఆర్మేనియనుల [illegible] నవాసరద్ (Nauasarad) [illegible] స్త్రీలు [illegible] హిందువులు [illegible] రాజ [illegible] అంగెఘ్ (Angegh) [illegible] ఫైటకరన్ [Phaitakaran] పట్టణమున [illegible] ౮౦౦ [illegible] ఈ హిందువుల [illegible] సంవత్సరము [illegible] హిందువుల [illegible] పాలింపబడెను. క్రీ. శ. [illegible] మాంగూన్ [Maugoon] అను [illegible] స్థాపించెను. [illegible] ౪౮౧ సంవత్సరము [illegible] [Sassanians] జొరాస్టర్ [Zoroaster] మతము స్వీకరించుటకై ఆర్మేనియనుల [illegible] వర్దన్ [Vardun] [illegible] ఆర్మేనియా హిందువులు [illegible] క్రైస్తవులతో కలిసిపోయి [illegible] పోగొట్టుకొనిరి.

పత్రికా పరిచారము

మా పత్రికకు నూతన చందాదారులను చేర్చుటకై [illegible] గ్రంథమాల కార్యదర్శులగు [illegible] రామకృష్ణారావుగారు పర్యటనము చేయుచున్నారు. [illegible] పత్రికా వ్యాపారమునకు తోడ్పడ ప్రార్థితులు.

గో. [illegible]

ఉస్మానియా విశ్వ విద్యాలయము

"నీతిశాస్త్రము"

గోలకొండ పత్రిక గత సంచికలో ఈ విశ్వ విద్యాలయముయొక్క బి ఏ పరీక్షలో కొందరు మరల ఇటీవల ఉత్తీర్ణులుగా జేయబడుటయు వీరందరును "నీతిశాస్త్రము'' న తప్పియుండిరనియు వివరింపబడియుండెను. నీతిశాస్త్రమున తప్పినవారు పరీక్షలో ఉత్తీర్ణులెట్లైరి? అని పలువురకు సంశయము కలుగవచ్చును కనుక ఈ విషయమున మేమెరిగిన సంగతులను పాఠకుల యుపయోగార్థము వ్రాయుచున్నాము.

ఉస్మానియా విశ్వ విద్యాలయముయొక్క ప్రత్యేక లక్షణములు రెండు. ఈ రెండు లక్షణములు హిందూ దేశము నందలి ఇతర విశ్వ విద్యాలయములలో లేవని చెప్పవచ్చు. ఈ రెండు మనదేశపు [illegible] సరసులు కనుక మహా మేధా సంపన్ను లగు మన ప్రభుత్వమువారు బి ఏ ఈ విశ్వ విద్యాలయమున ప్రవేశపెట్టిరి. దానిలో మొదటిది ఏదనగా పరీక్షలలో మత విద్య నిర్బంధముగా నేర్పరచుట. రెండవది దేశభాష మూలమున ఉన్నత విద్య నేర్పుట. ప్రస్తుతము మొదటి విలక్షణమును గూర్చియే చెప్పెదము. రెండవ దానిని మరియొక వ్యాసమునకై యుంచెదము. సరే మత విద్యలో కూడ బి ఏ పరీక్ష యందు ఉత్తీర్ణుడు కవలెనని నిర్బంధము నియమములలో మొదటనే ఆరంభమునుండి (౧౨) సంవత్సరముల క్రిందనే ఏర్పరచిరి. కాని కాలేజిలో మత విద్య కొరకు విద్యార్థుల వివిధ మతములను బట్టి ఉపాధ్యాయులను నియమించలేరు. క్రైస్తవ పారసీక హిందూ విద్యార్థులకు మతవిద్య ఏర్పాటు చేయలేదు. ఏలకనా మహమ్మదీయ మతములోని షియాశాఖ బాలురకొరకు కూడ ఈ విషయమున ఏర్పాటులు జరుగలేదు. ఉపాధ్యాయులను పెట్టకపోయిన మానె పైన చెప్పిన మతముల బాలురు చదువ వలసిన పవిత్ర గ్రంథములైనను నిర్ణయించలేరు. నియమములలో "సున్నీ'' (మహమ్మదీయ) శాఖవారికి మాత్రము పుస్తకముల నిర్ణయించిరి, ఉపాధ్యాయుల నేర్పరచిరి. అయితే తక్కిన మతస్థులకు ఏమిచేయుమనిరో ఏమియు లేదు. తక్కిన మతస్థులందరు మతవిద్య చదువ వలసిన నిర్బంధము లేకయే గడచిన ఇన్ని సంవత్సరములలో బి ఏ పట్టములను పొందుచుండిరి. సున్నీ మహమ్మదీయ విద్యార్థులు కట్టడి మూడు విషయములు నిర్బంధముగా చదివి పట్టభద్రులు కాగా తక్కిన మతస్థులందరు సులభముగా రెండు విషయములే చదివి పట్టభద్రులైరి! అదృష్టము [illegible]!!

అయితే ఈ సౌలభ్యము ఎల్లకాలము జరుగునా? గత బి ఏ పరీక్షకు మూడునాల్గు మాసముల ముందు విశ్వ విద్యాలయమువారు ఇతర మతస్థులకు కూడ [illegible] అనగా వారు కూడా మూడవ విషయమును నిర్బంధముగా చదువవలెనని నోటీసు పెట్టిరి. కాని ఒకమాసము గడవక [illegible] "సున్నీ''లు కాని తక్కిన మతస్థులందరకు మతవిద్య'' కు బదులు "నీతిశాస్త్రము'' నిర్బంధమని శాసించిరి. అప్పుడు రెండు విధములగు ఆక్షేపణలు వచ్చినవి. (౧) మతవిద్యకు బదులు నీతిశాస్త్రము పెట్టుట మంచి పద్ధతి కాదనునది. (౨) పరీక్షకు మూడు మాసములుండగా క్రొత్త విషయము నిర్బంధముగా పెట్టరాదు. ఈ నిర్బంధము వచ్చు సంవత్సరమునుండి పెట్టదగును గాని ఇప్పటివారిని నిర్బంధ పరచుట అన్యాయమను. రెండవది. వినిలో మొదటి యాక్షేపణ సహేతుకమైనదే. ఎందుకనగా మతవిద్య ప్రత్యేకముగు నొక మత సంప్రదాయములను [illegible] బోధించునది. నీతిశాస్త్రము అన్ని మతములవారికి సమానములే, సమానముగా నుపయోగపడునదే. నీతిశాస్త్రము నేర్పినంత మాత్రమున విద్యార్థికి మత విద్య నేర్పినట్లు లెక్కలోనికి రాదు. అందుకని నీతిశాస్త్రము నిర్బంధముగా నుంచినచో నిష్పక్షికముగా నుండును గాని మహమ్మదీయులలోని సున్నీ శాఖ వారికి మాత్రము మతవిద్య నేర్పి తక్కిన వారందరకు నీతిశాస్త్ర పాఠము చాలునని చెప్పుట ఏల? పట్టభద్రుడగుటకు మత విద్య అవసరమైనచో మహా [illegible] ఆరంభించిన ప్రభుత్వమువారు క్రిందచెప్పబడిన అన్ని మతముల వారి కేర్పరచలేదు? అనవసరమైనచో ఒక్కరికి [illegible] అని చెప్పవలెను [illegible] ఈ విషయము విశ్వ విద్యాలయమువారు [illegible] పెట్టలేదని ఆలోచించరు. కాని రెండవ ఆక్షేపణను మాత్రము కొందరు హిందూ మహమ్మదీయ విద్యార్థులు కలిసి అధికారులకు తెలిపి మూడు నెలలుండగా ఈ క్రొత్త విషయము నిర్బంధముగా పెట్టుట అన్యాయమని వాదించిరి. అధికారులు "మేము ఏమి చేయుదుము? [illegible] ప్రభుత్వమువారు నిన్న మొన్ననే [illegible] విద్యార్థుల విషయము నిర్బంధముగా చేయ శాసించినారు. అట్లు కొరకు జరుగక తప్పునా?'' యనిరి. కొందరు విద్యార్థులు ఈ విషయమున ప్రభుత్వమునకే [illegible] ద్వారా [illegible] దలచిరి. కాని వారిని అధికారులు [illegible] బుజ్జగించి వారిచేత విద్యార్థుల దరఖాస్తు [illegible] అధికారులు ఇంత ప్రోత్సహించిరో? [illegible] "నీతిశాస్త్రము'' [illegible] విద్యార్థుల ఆశతోను [illegible] నీతిశాస్త్రము [illegible] మహమ్మదీయ విద్యార్థులకును హిందూ విద్యార్థులకును [illegible] గ్రంథకర్త వ్రాసిన సూత్రములను [illegible] మహమ్మదీయ ఉపాధ్యాయుడు బోధింప [illegible].

తుదకు పరీక్ష జరిగి [illegible] ప్రకటించిన నాడు పలువురు హిందూ విద్యార్థులు బి ఏ లో "ప్యాసు'' అయినట్లును "నీతిశాస్త్రము'' లో "ఫేలు'' అయినట్లును ప్రకటింపబడినది. మేము "ప్యాసైనట్లా'' "ఫేలైనట్లా'' మాకర్థము కాదని యవ్వరు [illegible] అన్ని విషయములలో ఉత్తీర్ణులైతే గాని "ప్యాసు'' గావించనివారు అని విశ్వ విద్యాలయము యొక్క క్యాలెండరులో నున్నది. అదే నిజమైతే ఈ "ఫేలు'' ఎమిటి? సరే ఆ నేరమునకు [illegible] ఎల్ ఎల్ బి తరగతిలో చేర్చుకొనరు! ఎం ఏ లో చేరదలచిన వారిని చేర్చుకొనరు!! అట్టివారు బి ఏ తో చదువు ఆపుకొన దలచిన వారి గతియేమి? డిగ్రీ దొరకునా? దొరకదా? ఉస్మానియా విశ్వ విద్యాలయ పరిభాష ప్రకారము "ప్యాసు'' అనగా నేమి? అను ప్రశ్నలు పలువురు పెద్దల యొక్కయు ఎన్నల [illegible] యము మా సమక్షమునకు వచ్చెను. తుదకు ఒక అభ్యర్థి కొంత ధైర్యము చేసి ఈ గహనాంశమును సమస్యను పరిష్కరింప రిజస్ట్రారుకు ప్రార్థించెను. క్రమముగా వారి దరఖాస్తు ఎంతో శ్రమమీద ఎందరినో దాటి చేరగా, ఫ్యాకల్టీ సంఘమువారి యొద్దకు వచ్చెను! సంఘమువారు ఏమి తలంచిరో ఏమి ఆలోచించిరో ఎట్లు సమన్వయించుకొనిరో కాని చిక్కు విడదీసిరి! "నీతిశాస్త్రము'' న మాత్రము "ఫేలైనవారికి పట్టమునిచ్చెదము'' అని తెల్పిరి!!

విశేషములు

అమెరికాలో నొక కోటీశ్వరుడు షికారుకు పోవుటకు విమానము చేయించుకొనినాడు ౧౦ ౧౫ గురు కూర్చుండవచ్చును కూర్చుండు గది గ్లాసుతో చేయబడినది అందుచే పోవునపుడు అంతయు చూచుటకు వీలుగలదు ఈ విమానము గంటకు ౧౫౦ మైళ్ళు పోవును

ఒక శాస్త్రజ్ఞుడు తుపాకిమందు గోలీలు కొట్టిన యేమి చెడిపోని గ్లాసు కనిపెట్టినాడు

ఫ్రాన్సు సమీపమున ఒకలోయిపైన ౪౩౪ అడుగుల ఎత్తున్న, ౧౭౭౯ అడుగుల పొడువువంతెన గలదు

రెండులక్షల సంవత్సరముల క్రిందటి మనుజుని పుర్రె ఇంగ్లండునందు దొరకినది

ప్రపంచములో నెల్ల గొప్ప సొరంగము న్యూయార్కు సమీపమున గలదు పొడుగు ౧౫౪ మైళ్లు

ప్రత్తి ధరలు చిత్రముగా ప్రియమగుట

ఈ సంవత్సరము అమెరికాలో ప్రత్తి పంటలు చాలతక్కువ యైనదని వ్యాపారులకు తెలిసినపుడు ధరలు మీద మీద హెచ్చించి అమ్మ మొదలిడిరి అమెరికాలో యుద్ధకాలమందు మాత్రమే కలిగియుండెను అమెరికాలో గత సంవత్సరమునకన్న ఈ సంవత్సరము ౧౧ లక్షల బేళ్లు ప్రత్తి తక్కువ యైనదని బొంబాయికి తంతి రాగా కొన్ని వ్యాపారస్థలములలో చేరెను అదినము ౧౦౦ రూపాయీలు ఉండినది సాయంత్రమునకే ౧౦౫ ధర అయ్యెను ఆగష్టు ౯ మంగళవారము ప్రొద్దున ౧౨౫ ధరతో ప్రారంభమయ్యెను సాయంత్రము ౧౩౧ అయ్యెను

వ్యభిచార హత్యలు

ఫ్రాన్సు దేశములోని కచ్చేరీలలోని జ్యూరీలు మగడు భార్యను గాని భార్య మగనిగాని ప్రియుడు ప్రియురాలిని గాని జబిభి యుపపతిని గాని, తమ తమపట్ల ద్రోహముచేసి వ్యభిచరించినచో ఖూని చేసిన నేరము కాదని యభిప్రాయమిచ్చుట సాధారణమైనది కొంతకాలము క్రిందట సోమ్ అను ప్రదేశమందు ఒక సిద్యగాడు తనభార్య వ్యభిచరించుటను జూచి కుపితుడై యా స్త్రీని గదివిసినవాడు మమికి పోయిన గోడపై ప్రాకిపోవుచున్న తనభార్యను తుంట తుంటలుగా పడునట్లు పొడిచెను వీధిలో నందఱును చెప్పుదిగా ఈ దుమదండనమును ఒక గంటవరకు జూచుచుండిరేకాని యామెను రక్షింపలేరి ఇప్పుడు సుప్రసిద్ధులైన న్యాయవాదులు ఇట్టి నేరములకు కొంత తక్కువ శిక్షవిధించుచుండిన బాగుండునని యభిప్రాయ మిచ్చుచున్నారు

౪౦౦ గంటల వరకు ఎండకాయుట

యూరపు ఖండములోని నార్వేదేశములో నుష్ణమత్యంతముగా నున్నది కొన్ని పశువులు కూడ కాకకు చనిపోయినవి ఉత్తరధ్రువ సమీపమున వేడి మిచాల హెచ్చిపోయినది, అట్టిదను ప్రదేశములో సాధారణముగా మధ్యరాత్రి సమయములో సూర్యుడు చాల కాలములకు అస్తమించడు, ఈ ప్రదేశమందు కొన్ని దినముల క్రిందట సూర్యుడు ౪౦౦ గంటలవరకు ఒకే రీతిగా మండ పోయెను

పిల్లా లేక పిల్లవాడా

జర్మని దేశములో నొకవృద్ధ జ్యోతిష్కుడు బయలుదేరినాడు ఇతడు కడుపులోని శిశువు యొక్క లింగమును చెప్పగలడు పుట్టబోవు శిశువు మగవాడా ఆడపిల్లయా యను సంగతిని అడిగినచో టుంటనే తప్పకుండా చెప్పునాడట ఇంతేకాదు చిత్రము గర్భమునందలి శిశువును అతడు పుల్లింగమును స్త్రీ లింగముగా లేక స్త్రీ శిశువును పురుష శిశువుగా నెట్లు గోరిన నట్లు చేయగలడట తల్లికి కొన్ని సూచనలు చేయునట ఆ ప్రకారము నడచుకొనిన కోరిన లింగము గల శిశువు పుట్టునట ఎవరికైన జాతకములు చెప్పిన తైన వారు పురుషులా స్త్రీలా వెంటనే చెప్పగలడు

ఈ రహస్యము నితరులకు చెప్పుమనిన నతడు చెప్పడు

కోతులకు చదువు

యేల్ యూనివర్సిటీలో మనుష్యులతో బాటు కోతులకు కూడ విద్యాభ్యాసము చేయించు నేర్పాటులు చేయుచున్నారు అచ్చట నాలుగు "చింపంజీలు" ఉంచినారు ఈ "చింపంజీలు" పెద్ద కోతులు ఈ వానరముల యొక్క మనోశక్తి వృద్ధి పఱచి చదువుచెప్పు నేర్పాటులు చేసినారు

వివిధ విషయములు

మైసూరు సంస్థానమందలి రజతోత్సవము

మైసూరు మహారాజా వారి రజతోత్సవ సందర్భమున సంస్థానమందంతట ప్రాంతములందు దేవళములు, మసీదుల యందు ప్రార్థనలు ఉపన్యాసములు జరిగెను. ప్రజలచే మహారాజా వారికి సన్మాన పత్రము సమర్పింపబడెను. ప్రజలు మహారాజా వారి యందున్న గుణముల గొనియాడుచు, వీరి రాజ్యపాలనమందు ... సంస్థానపు కట్టుబడిలో 10½ లక్షలు తగ్గించి వీరియందుగల విశ్వాసమును ప్రకటించిరట్లు సన్మాన పత్రమందు వెల్లడించిరి. రాజావారు ప్రజల యొక్క క్షేమాభివృద్ధినే ఎల్లప్పుడు కోరుచుందుననియు, రాష్ట్రమున కనేక విధముల ఆర్థికాభివృద్ధికి ఆవశ్యకమగు ప్రోత్సాహము నొసంగుచుందుననియు, ప్రజలు తమయందు చూపిన భక్తి శ్రద్ధలకు అమిత దినము తమ సంతోషమును వెల్లడించిరి.

ఈ యుత్సవ సందర్భమున గోపురమును మహారాజా గారు తెరచిరి. వీరు బాల్యమునుండి సర్వేంద్రనాథ నీలకంఠ శాస్త్రుల వారి జన్మదినమున శంకుస్థాపనోత్సవము జరిపిరి.

చీరాల వైద్య సహాయము

భారత ప్రభుత్వమువారు ... సేవా దళమువారు చీరాలకు పంపించిరి. వైద్య సహాయము చేయుటకు ... తిరిగివచ్చిరి.

ఆంధ్రులు గారికి స్వాగతము

... భారతీయులందరును ... అంద్రులుగారికి ఘనమగు స్వాగత మొసంగిరి. ఇచట ... సభయందు ఉపన్యసించిరి. వీరికి లభించిన స్వల్పకాలమున ... ప్రాంతము లన్నియు సంగతులు తెలిసికొనిరి.

సాంఘికమూర్తి గారిని సన్మానించుట

నాగపూరు ... మహోత్సవము విజయము ... శ్రీయుత సాంబమూర్తి గారి సేవను గొనియాడుచు ... సన్మాన పత్రము నొసంగిరి.

శివలింగ పున ప్రతిష్ఠ

త్రిపురాంతకము (కలకత్తా) ... ఆలయమునందు ... పున ప్రతిష్ఠ గావించిరి.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘము

బెజవాడయందు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక సభా దేశము జరిగినది. శ్రీయుత ... ప్రకాశము గారి అధ్యక్షత క్రింద ... ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశము జరిగెను. ... [illegible]

అస్పృశ్యతా నివారణము

మద్రాసు రాష్ట్రములో అస్పృశ్యతా నివారణ కొరకు ప్రచారము సలుపుట ... హిందూ ... బాలికలు ... విరాళము లిచ్చిరి. ప్రచారము జరుగుచున్నది.

[illegible] కమీషను

లండను టైమ్సు పత్రిక ... సైమను కమీషను ... భారతీయ ప్రభుత్వము వారి ... ప్రభుత్వమువారు ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ఈ కమీషనులో ... సభ్యులు ... భారతీయుల అభిప్రాయము ... అనుచున్నట్లు వదంతి.

ఒకలక్ష ప్రజలకు నివసింప నీడలేదు

బీహారు రాష్ట్రమున అతి వర్షముల వలన కొన్ని మోటు గ్రామములు కూలిపోయినవి. ఒకలక్ష ప్రజలు నిలువనీడలేక అల్లాడుచున్నారు. ... ప్రదేశమునందు పంటలకు వలన నష్టము కలిగినది.

వంగరాష్ట్ర నిర్బంధము

వంగరాష్ట్ర ... ఈ నెల ౨౦ తేది ... [illegible]

గుజరాతు అధోగతి

... గుజరాతు ... గ్రామములు నీటియందున్నవి. ... ప్రజలకు ... తెలియుటలేదు. ఇతర దేశములలో ఇట్లు జరిగిన ... ప్రభుత్వము వారెంతయో సహాయము చేసి యుండెడివారు. భారత దేశమున ప్రభుత్వము ఇట్టి ... ప్రజల పైననే విడిచివేసి ... గ్రామవాసుల బంధువులు ... తెలియక విలపించుచున్నారు. ... ప్రభుత్వమువారు ... వారు ... ప్రజలు ... కొలుకొనుటకు ...

భారతీయులకు, భారతదేశమునకు, నరకమున సుఖమింకపనియుచు

... సహాయమునకు ... భారతీయులు ... భారతదేశమును నరకకూపమునకు ... సహాయమునకు వచ్చినటుల ... వంటిది ...

౧౦ వేల ప్రజలు తిరుగుబాటు

దక్షిణ ఆఫ్రికా దేశమున ప్రభుత్వ ప్రదేశములకు ... ౧౦ వేల ... తిరుగుబాటు చేసిరి. ... గడ్డపారలు, ... యుద్ధమునకు సిద్ధపడినట్లు ...

సైనిక శిక్షణము

కర్నల్ ... గారు భారతీయ యువకుల సైనిక శిక్షణము ... ప్రబోధించుచున్నారు. ... యుద్ధము ... శాంతి ... భారతీయులకు ... సైనిక శిక్షణ ... ముఖ్యమని ... చెప్పిరి.

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య

... శాస్త్రిగారు ... భారతీయుల ... గారి ... ప్రయత్నములు ... గౌరవము ... శ్రీనివాస శాస్త్రిగారి ... యిచ్చుచుండిరి.

జాతీయ సభాధ్యక్షుని సందేశము

శ్రీమాన్ ... శ్రీనివాస అయ్యంగారు ... వారి ... ముఖ్యమున ... అభివృద్ధికొరకు ప్రయత్నింప వలయునని ... సందేశము ... చిరి.

నెల్లూరు జిల్లా మహాసభలు

నెల్లూరు జిల్లా రాజకీయ మహాసభ ... గాంధీ మహాత్ముని ప్రారంభ మహోత్సవము ... స్వాగత ... ఏర్పాటు ... జరుగుచున్నవి.

స్వరాజ్య స్కీము

... స్వరాజ్య ... భారతీయులకు ... ఎనిమిదవ ...

దీనబంధువునకు స్వాగతము

దీనబంధు అను బిరుదము ఆండ్రూసు గారికి ... ఆండ్రూసుగారికి ... ఎట్టి ప్రతిఫలాపేక్ష లేక ... ౨౦ వ తేది ... భారతదేశపు ప్రథమ ... స్వాగతము ... భారతీయులను ... ఆండ్రూసుగారు ప్రేమను ... గౌరవము ... స్వాగత మొసంగెదరని ... దక్షిణాఫ్రికాలో ... భారతీయులు ... శ్రీనివాస శాస్త్రిగారి ... భారతదేశ ప్రతినిధిగా ... స్పష్టముగా తెలుపబడి యున్నది.

(ఎంకా యున్నది)

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర శ్రావణ బ॥ ౫
బుధవారము

మన రైల్వే కంపనీ

నిజాం ఇనపదారి (నైజాం గ్యారంటిడ్ స్టేటు రైల్వే) ఇంగ్లండునందు స్థాపింపబడిన నొక బోర్డు యాజమాన్యమున నున్నది ఈ బోర్డువారు ఏజెంటును నియమించు చుందురు అతడే ఇచట కంపనీకి సర్వాధికారి మన ప్రభుత్వమువారీ కంపనీకి అయోమార్గము కొన్ని సంవత్సరములకొఱకు కంట్రాక్టుపై నిచ్చియున్నారు అట్టి కంట్రాక్టును ఇంతవఱకు కపుడపుడు పొడగించు చుండిరి ప్రస్తుతమున్న కంట్రాక్టు ౧౯౩౭ సంవత్సరముతో అంతమొందును ఆగడవు పిమ్మట మఱల కంపనీవారికి కంట్రాక్టు నొసంగుటకు ప్రభుత్వము వారికిచ్ఛలేదని తెలియ వచ్చినది వీరు రైల్వే పరిపాలనము నిర్వహించెదరు ఇందువలన ఏజెంటు నిజాం ప్రభుత్వము వారిచే నియమింపబడును అంతియే వేరు మార్పులు కలుగ జాలవు

ప్రభుత్వమీ అయోమార్గమును తమ హస్తగతము జేసికొనిన ప్రజా సౌకర్యముగూర్చి చక్కని యేర్పాట్లు చేయుదురని ప్రజాభిప్రాయము ఏలయన ప్రజాసౌఖ్యమే ప్రభుత్వముయొక్క ముఖ్యోద్దేశము కదా! ఇపుడయోమార్గము విస్తరింప వలసినది ముందెన్ని యోజనములకు వేయబడును అట్టి యెడ రైల్వే పరిపాలనము ప్రభుత్వమువారి ఆధీనమునందుట సమంజసము ఇంతియకాక ప్రభుత్వమువారు రాజ్య పరిపాలనా సౌకర్యములననుసరించి ఏయే ప్రదేశములయందీమార్గ మందవలయునో దెలిసికొని తదానుసారము వర్తించుటకు వీలు కలుగును. మఱియొక విషయము ఏ రాష్ట్రమయినను ఎల్లప్పటికి వేరొక దేశీయులపై ఆధారపడి యుండిన సర్వతోముఖాభివృద్ధి నొందజాలదు. అందుకొఱకు కిప్పటినుండి ప్రభుత్వమువారు కొందఱికి రైల్వే పరిపాలనమునందు శిక్షణ గఱపి సమర్థుల జేయవలయును. ఇతర విషయముల గూర్చి విదేశములకు ప్రతి సంవత్సరము నియమిత సంఖ్య విద్యార్థులను పంపుచున్నట్లు దీనికైకూడ కొందఱిని పంపుచుండిన ౧౯౩౭ సంవత్సరము వఱకు తగిన అధికారులు సిద్ధమగుదురు కంట్రాక్టు గడవు అంతమొందుటకింకను ఆరు సంవత్సరములు గావలయును ప్రభుత్వవారిపుడే పూనికొనిన ఈకాలములోన దేశీయుల రైల్వే పరిపాలనమున కర్హుల జేయవచ్చు ననుటలో సందియము లేదు

రైల్వే కంపనీ ప్రభుత్వమువారి ఆధీనమున నుండనందున ప్రజలకెట్టి యిబ్బందులు కలుగుచున్నవో ఈ సందర్భమున దెలిసికొనుటకు ప్రయత్నింతము గత సంగ్రామము వలన రైల్వే పరికరములు ప్రియమగుటచే రైల్వే చార్జీలు భారత దేశమునందలి అన్ని కంపనీలవారును హెచ్చించిరి అందుచే మన రాష్ట్రమునందలి కంపెనీ వారుకూడ నష్టము కలుగకుండ రైల్వే చార్జీలు హెచ్చుచేసిరి యుద్ధానంతరము కర్మాగారములయందు పూర్వమువలెపని జరుగగా పరికరముల సంఖ్యపెరిగి ఒకదేశము వేరొక దేశముపై పోటీ జేయుటవలన ధరలు తగ్గుచున్నవి మన కంపనివారికి పరికరములు చౌకగ చిక్కుచున్నను యుద్ధ సమయమునన్న చార్జీలనే నిలిపి అమిత లాభమును పొందుచున్నారు హిందూస్థానమునందలి ఇతర కంపనీలవారు ధరలు తగ్గించి ఒక సంవత్సరమునకు పైన గడచినది ప్రయాణీకుల చార్జీలేగాక వ్యవసాయ పనిముట్లపై రూపాయికి నాలవ భాగమువఱకు తగ్గించి యున్నారు మన రైల్వే కంపనీ వారయినను మొదటి, రెండవ, తరగతుల ప్రయాణీకుల సౌకర్యము గూర్చి శ్రద్ధవహించు చున్నారుకాని కంపనీవారి ఆదాయము యొక్క సగము భాగమునకు మూలాధారులగు మూడవతరగతి ప్రయాణీకుల గూర్చి దృష్టి ప్రసరింప జేయరు. ప్రజా సంఘములీ విషయమై మొఱపెట్టు చున్నవి అయినను వినువారులేరు అయినను మన రాష్ట్రము నందలి రైల్వే కంపని ఇతర కంపెనీల కన్న వెనుకబడి యున్నది. ఇతర రాష్ట్రముల కంపెనీల మొదటి, రెండవ తరగతుల రేట్లకును, ఈ కంపనీ రేట్లకును సమానత్వము గనుపించదు. మూడవ తరగతి చార్జీలు తగ్గుటకు గూర్చి అశ గన్పట్టుట లేదు మూడవ తరగతి ప్రయాణీకులే జనిశాపవరము[illegible] వెలలు హెచ్చుటచే కష్టముల పాలగు చున్నారు. కంపనీ యొక్క నిర్ణయ రేట్లను చూచి చెప్పుటకు లేకుండ నోర్మించు చున్నను వారికి సౌకర్యములు కలిగించుటకు కంపనీవారు పూనుకొనుట లేదు

కనుక రైల్వే రేట్లు తగ్గించుట గూర్చి బోర్డువారు శ్రద్ధ వహించవలసి యున్నది నిజాం ప్రభుత్వ పక్షమున ఆర్థిక శాఖామంత్రులగు నవాబు హైదరు నవాజు జంగ్ బహాదురు బోర్డు సభ్యులుగ నున్నారు వారు శ్రద్ధ వహించి ఇతర సభ్యుల ప్రోత్సహించిన ప్రజల యిబ్బందులు తొలగి పోవునని మా ఆశయము

కృతజ్ఞత

కృష్ణాజీ నాయకుగారు

కృష్ణాజీ నాయకుగారు (కంట్రాక్టరు) రెడ్డి హాస్టలులోని గ్రంథాలయమునకు గాను అయాచితముగా ౫౦౦ రూపాయిల విలువ గల పుస్తకములను దాతయొక్క నియమములకు ప్రకారము ఆంధ్ర సంస్కృత గ్రంథములు మాత్రమే యీ సెక్షనుతో తెప్పింపవలెనని వీరు కోరినారు దేశభాషపై గల వీరి యభిమానము మెచ్చుకొనతగినది మఱియు ఈ గ్రంథములు తమకీర్తిశేషులగు తండ్రిగారైన గోపాలరావు నాయకుగారి జ్ఞాపకార్థముగా నిచ్చియున్నారు రెడ్డిహాస్టలు అధికారులు వీరి యౌదార్యమునకెంతయు కృతజ్ఞులుగా నున్నారు వీరి సహాయమునకై వీరు వంద్యులు

శ్రీయుత డి. లక్ష్మీనారాయణగారు

"Writings and Speeches of D Laxmi Narayan" అనగా "డి లక్ష్మీనారాయణ వ్యాసములు, ఉపన్యాసములు" అను గ్రంథమును గ్రంథకర్తగారు రెడ్డిహాస్టలుకు పంపియున్నారు ఈ గ్రంథమందు రాజకీయ శాసన సభా విషయములు మున్నగునవి కలవు ఇది సుమారు ౪౦౦ పుటల గొప్ప గ్రంథము గ్రంథకర్తగారిదివరకే రెడ్డిహాస్టలునకు కొన్ని గ్రంథములొసంగియుండిరి వీరియీ యౌదార్యమునకు రెడ్డిహాస్టలు కమిటీవారు చాలకృతజ్ఞులు

శ్రీయుత తాటికొండ తిమ్మారెడ్డి దేశాయిగారు

వీరు బహుగ్రంథకర్తలు దేశాయిగారు ఆంధ్రములో రచించిన గ్రంథముల నన్నింటి ప్రతులను మా రెడ్డిహాస్టలుకు పంపియున్నారు వీరికిని రెడ్డిహాస్టలు కమిటీవారు చాల కృతజ్ఞులు

గురుదత్ సింగుగారు

గురుదత్ సింగు అనువారు మూడు వారములనుండి రెడ్డిహాస్టలులో విద్యార్థులకు శాస్త్రీయ వ్యాయామ పరిశ్రమముల నేర్పుచున్నారు వీరు ప్రతి శుక్రవారము ౫ గంటలనుండి ౮ గంటలవరకు హాస్టలులో తమ అనుభవములను [illegible] ఇంతవరకు [illegible] [illegible]

[illegible]

స్థానిక వృత్తాంతములు

కళావంతుల సంస్కరణ ప్రచారము

జూలై ౩౧వ తేదీ, ఆగస్టు ౭వ తేదీలందు సికింద్రాబాదు దక్కను మానవ సేవాసమితి సెక్రటరీ, శ్రీయుత కేశమల్ల నరసింహముగారును శ్రీయుత, మంగళగిరి వీర రాఘవయ్య గారును కొన్ని కళావంతుల గృహములకు వెళ్లి సంఘ సంస్కరణ విధానములను, వారి బాహ్యమైనట్టియు అతి హేయమైనట్టియు, దేశ కళంకమునకు పుట్టి నిల్లయినట్టి యిప్పటి వారి వేశములనుగూర్చియు, అనేకుల అవమానమును మాన భంగముల బోధించి వారి మనస్సున సంస్కరణ బీజములను నాటుచు సాంఘిక ప్రచారమును జరిపిరి వారు వెళ్లిన గృహములయందు యువతీలలామలు వీరి పలుకుల మిక్కిలి శ్రద్ధతో వినినందు వలనను, వారికిగల సాంఘిక యాచారములయందు బాధమిన సంశయములను యడిగి తెలుసుకొనునంతటి శ్రద్ధ జూపినందు వలనను యీసాంఘిక సంస్కారమును దైవ కృపచే శీఘ్ర కాలములో అనుసరించి దేశ కళంకమును బాపి భారత స్త్రీ గౌరవమును గాపాడుదురని నమ్ముటకు వీలగుచున్నది

స్వసాంఘీయు లెంతయు వారివారి సంఘాభివృద్ధికి పాటు పడుటయే చాలక అన్ని జాతులవారును తమ తమ సాంఘిక సంస్కరణములకై యీ సంఘమును యమపాశమునుండి విముక్తి గావించుటకై ప్రయత్నమునకు సదరు సాంఘికాభివృద్ధికి చేయూతనొసంగ వేడుచున్నారు

ఇట్లు
యస్ శ్యామరావు
సికింద్రాబాదు

మైసాలో డాక్టరుపైన దొమ్మి

(నిజాము విజయ పత్రిక ౯ మెహరు ౧౩౪౬ ఫ)

మైసా (నాందేడుజిల్లా) లో డాక్టరువామనరావు గాడ్గీలుగారు గతశనివారము సాయంత్రమువేళ ఒక చపరాసి గిర్నీమేనేజరు, ఇంకొక గృహస్థుడు వీరితో కలసి దవాఖానా నుండి యింటికి పోవుచుండగా హైదరు, పాషామియా అను పేరుగల యిద్దరు మనుష్యులు, కత్తి మరియు చేతికర్రల తీసుకొని దారికి అడ్డము వచ్చినిలిచిరి డాక్టరుగారు కారణము విచారించగానే ఒకడు తనచేతులోని కర్రను అతనిపైకి ఎత్తెను పరిచితులు కనపడగానే డాక్టరు గారివెంట నుండినవారు పారిపోయిరి డాక్టరుగారు దెబ్బనుధైర్యముతో తప్పించుకొని కర్రను పట్టుకొనిరి ఇంతలో రెండవ మనుష్యుడు డాక్టరుగారిపైకి తనకర్రను ఎత్తెను డాక్టరుగారు ఆత్మరక్షణ ప్రయత్నము చేయుచుండుట కనుపడిన వెంటనే మొదటివాడు తన కత్తితో చేయి కోసెను, ఈ గంద్రగోళమంతయు చూచి పెరవాళ్లను మరికొందరు ఇతరులును డాక్టరుగారికి తోడ్పడుటకై పరుగెత్తి వచ్చిరి ఈ వ్యవధిలో దొమ్మి చేసిన వారిద్దరు పారిపోయిరి [illegible] ప్రభుత్వమువారి [illegible] విచారణ [illegible]

రెసిడెంటుగారు

గౌరవ [illegible] మిస్టర్ [illegible] ఎం [illegible]

హిందూ సన్మార్గ యాంగ్లో వర్నాక్యులర్ మిడిల్ స్కూలు

గత ఆగస్టు సోమవారము నాడు సాయంకాలము [illegible] గంటలకు [illegible] పాఠశాల విద్యార్థులకు [illegible] పురస్కారోత్సవము జరిగెను సికింద్రాబాదు [illegible] గారు [illegible] నాయకులు [illegible] అధ్యక్షులై యుండిరి

వాణిజ్య శాఖ మంత్రి

గౌరవ నవాబు [illegible] గారు ఔరంగాబాదుకు దౌరాకు పోయిరి ఈ నెల ౨౫వ తేది వరకు తిరిగి రాగలరు [illegible] జాల్నా, పర్భని, నాందేడు, నిజామాబాదు కూడ దర్శించెదరు వీరును, వాణిజ్య పరిశ్రమల శాఖాధ్యక్షులగు మిస్టరు కొలిన్సు గారును, భారత ప్రభుత్వ పరిశ్రమ కార్యదర్శులగు మిస్టరు పి సి బట్టను ఔరంగాబాదులో కలిసికొనిరి

భూమ్యాదాయశాఖ డైరెక్టరు జనరలు

మిస్టరు టాస్కరు ఔరంగాబాద దౌరానుండి తిరిగి వచ్చిరి

ఉస్మానియా కళాశాల యూనియన్

ఈసంఘ సమావేశము ఆగస్టు ౧౫ తేదీ అధ్యక్షులగు అబ్దుర్రహిమాన్ సాహెబ్ అధ్యక్షతన జరిగినది ఉపాధ్యక్షుడు గత సంవత్సర నివేదిక జదివెను బహుమానములు పంచిపెట్టబడెను నూతన ఉపాధ్యక్షులు ఆడ్రెసు జదివిరి అధ్యక్షుల ప్రశంసించిరి ఆ ధ్యక్షులు పత్రికయగు "మజల్లెఉస్మానియా" అభివృద్ధికొరకు ప్రతి విద్యార్థి పాటుబడవలయునని సూచించిరి

ఉస్మానుషాహి మిల్లు

మిల్లు పనివాండ్రకు కలరా తగిలినందున [illegible] జూలైనుండి మిల్లు ఆపబడినది కొలది రోజులలో పనిమరల ప్రారంభింపబడునని దైనిక పత్రిక వ్రాయుచున్నది

రక్షకశాఖ

మెదకు మొహతెమిం అగు మౌల్వీ ఫరీదొద్దీన్ సాహెబ్ వరంగల్లు కైనను, మెదకు మదద్గారు మొహతెమింలగు మౌల్వీ మహబూబు హుసేన్ సాహెబ్ వారిస్థానమున పనిచేయుటకును అంగీకరింపబడరి

ప్రత్తిపంట

౧౯౩౬—౩౭ సంవత్సరమున [illegible] ఎకరముల ప్రదేశమునందు ప్రత్తి సేద్యము చేయబడినది గత సంవత్సరముకన్న [illegible] ఎకరములు హెచ్చుసేద్య మయినది కాల మనుకూలముగ నుండుటచే ఈ సంవత్సరము హెచ్చుసేద్యము చేయుటయు కొరణము ఇంతవఱకు పైరు బాగుగనే యున్నది పైమొత్తము నుండి [illegible] ఎకరములు మహారాష్ట్ర మునందును, [illegible] ఎకరములు తెలంగాణము నందున అని తెలిసికొన వలయును

అకాల మరణములు

గత శనివారము నాడు భోయిగూడెము నందొక బండివాడు చెరువులో మునిగి చనిపోయెను ఇతడెద్దుకు నీళ్లు త్రాపుటకై పోయి యుండెనట ఎద్దు బురదలో చిక్కినందున అది రాజాలకుండెను బండివాడు ఎద్దును తీయుటకై ప్రయత్నించ నీళ్లలో మునిగి చనిపోయెను

ఒక ముసలవయసు భూతము వారధి సమీపమున [illegible] నుండి పడి రెండుగంటల పిదప మరణమందెను గత మంగళవారమునాడు [illegible] వండరోడ్డు [illegible] చనిపోయెను

రాజ ప్రతినిధిగారు

ఇర్వినుప్రభువుగారు దండయాత్రముగ అజంతాగుహలకు నిజాం ప్రభువుగారి పక్షమున చేయబడిన విందు (లంచ్) గారగించిరి వీరటు ఎల్లోర అజంతా చిత్రములు జూచుటకై వచ్చిరి వైస్రాయి గారు చిత్రముల జూచి చాల మెచ్చుకొనిరని తెలియుచున్నది

కాలమాన నివేదిక

ఆగస్టు ౧౭వ తేది శుక్రవారమున వరంగల్లునందు ౩ [illegible] ఇంచుల వర్షము కురిసినది ఆకాశము మేఘములచే కప్పబడి యుండెను గంగావతి, అమ్రాబాదు, కల్వకుర్తి, దేవరకొండ, మిర్యాలగూడ, ఆర్మూరు, నిర్మల తాలుకాలలో వర్షము మిగత ప్రదేశములందు పుష్కల పైరులు బాగుగ నున్నవి కల్వకుర్తి తాలుకాయందు ఆకువపురుగులు పూర్తిగ నాశన మయినవి మహబూబునగరు, వరంగల్లు, ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాల యందచటచట పశువ్యాధి వ్యాపించియున్నది జిల్లాలయందు గోధుమలు, దొడ్డుబియ్యము జొన్నలు రూపాయికి ౩౯ [illegible] సేర్లు విక్రయింపబడుచున్నవి రాజధాని యందు దొడ్డు బియ్యము జొన్నలు, రూపాయికి [illegible] సేర్లు విక్రయింపబడుచున్నవి రాయచూరు భూమిని వారణ పనులు ఆపివేయబడి ముద్గల బెలిహార రోడ్డు పని జరుగుచున్నది ఇచట సగటున నిత్యము [illegible] గురు పనివాండ్రు పనిజేయుచున్నారు సింధనూరు నందు [illegible] మందికి ఉచిత సహాయము చేయబడినది

విచిత్రమైన వైరాగి

గడచిన [illegible] ఆగస్టు [illegible] నాడు సుజాత మేనేజరు అగు శ్రీయుత బి ఎస్ శర్మ గారు బి ఏ, గౌలీగూడెము బజారునుండి సుజాత కార్యాలయమునకు వచ్చుచుండగా నొక వైరాగి బట్టలతో నున్న యొక వ్యక్తి వారిని ఆకలి నెపముపై నాపెను మొదట నా వ్యక్తి మాటలను లక్ష్య పెట్టలేదు రెండుమూడు పర్యాయములు పిలువగా నాగి మూడువారాలుగు పైసలాతని చేతిపెట్టి వదలి పోవుటకు సిద్ధమైరి ఇచ్చిన పైసలు చాలానియుండకపోయిన నిమ్మని అండడిగెను అతడు నిజముగా నాకలిగొని యున్నాడని తలంచి శర్మ గారు తమ జేబులోనున్న మనిపర్సును తీసి నాలుగణాల బిళ్లనొకదానిని అతని ప్రసాదించిరి అబిళ్లను తీసుకొని ముఖము వికృతముగా జేసి అతని దానిని పాలుగా మార్చెను! అంతలో మార్గస్థులు కొందరు వీరిచుట్టు మూగిరి వారిని వదిలి పొమ్మని విజ్ఞాపించి ఆ వైరాగి వేషధారి శర్మగారిని మనిపర్సులో నున్న రూపాయిల నిమ్మని కోరెను వారు రూపాయలు 'సుజాత' కార్యాలయమునకు చేరినవనియు, వానిని నిచ్చుటకు వీలు కాదనియు ఖండితముగా జెప్పిరి 'ఇవిగో' రూపాయలు నా చేతికి వచ్చినవి, ఇపుడేమందురని' 'సాధూబాబా' యనెను శర్మగారి కాశ్చర్యమయ్యెను మనిపర్సు చూచుకొనిరి [illegible] రూపాయిలు ఉండెను దానిలో నొకడబ్బైనను ఏమియు అనలేక నిర్విణ్ణులై నిలబడిపోయిరి "ఈ రెండు రూపాయలు రాముని ప్రసాదము తీసుకొని వెళ్లు, వెనుకకు చూడకు, నీవు పెద్దవాడవయ్యెదవు" అని 'వైరాగి' తీక్ష్ణముగా పలికి రెండు రూపాయలు యిచ్చివేసెను శర్మగారాతని విచిత్ర శక్తికిలోనై మారుమాటాడక వెడలిపోయిరి

ప్రస్తుతము అటువంటి వైరాగులు నగరమున [illegible] తిరుగుచున్నారు పైవారి యనుభవము [illegible] ప్రజలు తమ ద్రవ్యదనము అందుంచుకొని నష్టము కలిగింపకొనకుండుటకై సూచించు చున్నాము

జాబులు

బహిరంగ లేఖకు ప్రత్యుత్తరము

గోలకొండ పత్రిక (౨౬) సంచికలో ప్రకటింపబడిన బహిరంగ లేఖకు శ్రీయుత శ్రీరామరావుగారిచే క్రింది ప్రత్యుత్తరము పంపబడినట్లు తెలిసినది. మూలము ఉర్దూ భాషయందున్నది. దాని యనువాదము తెనుగున నిచ్చుచున్నాము. గో. ప. సం.

మంజానబు శ్రీ రామారావు వకీలు దర్జే అవ్వలు సాకిన్, హనుమకొండ

ఇనాం

వస్త్రాలేరావుగారు వగైరాలు నోటీసు మీద దస్తకతులుచేసి జారీచేసినవారు

సంగతులు తెలుపుటకును వివరముగా జవాబు యిచ్చుటకును ముందు, తెలుసుకొని అడిగి తెలిసికొనుట అవసరముగా గోచిన విషయము లేమనగా మీ సమాజము ఎప్పటినుండి స్థాపితమై యున్నది? ఏయే నియమములకు లోబడియున్నది? ఏయే సూత్రములకును, చర్యలకును బద్ధమై యున్నది? దానికి విచారణాధికార పరిమితి (హద్దె ఇక్తియార్ సమాఅత్) ఎంతవరకున్నది? మరియు ఏ విధమైనట్టి యొట్టి హిందువులు?

మీ బహిరంగ లేఖ మానసికోద్రేకములతోను, ఆవేశపు సంగతులతోను, ఆక్రమములును, కోపావేశము కలిగించునట్టివియు నగు విషయములతోను నిండియున్నవి. మరియు నాకు సామాన్యముగాను, మరియు ప్రత్యేకముగాను మీ విశ్వాసములను, లక్షణములను [illegible] విధానమును తెలిసికొనుటకు అవకాశము ఎప్పుడును కలుగలేదు. నా స్థితిగతులును, జీవన విధానమును తెలిసికొను సాధనము శ్రోత్రవాసనగుట వలన మీకును నిశ్చయముగానే లేదు. కనుక నేను ప్రశ్నలు వేయ నిర్బంధింపబడితిని. ఏలయనగా, మతసంబంధమైనట్టియు, ఖానూను సంబంధమైనట్టియు, సామాజిక సంబంధమైనట్టియు జవాబుదారీలను పరిష్కరించుకొనుటయందు ఎట్టి కష్టమును కలుగగూడదని దయచేసి, తిరుగుటపాలో స్పష్టముగను, వివరముగను నిజ జవాబు వ్రాయించగలరు. మరియు మీ సమాజముయొక్క నియమముల ప్రతియొక్కటి పంపగలరు.

షరహా దస్తుకం శ్రీరామారావు వకీలు

హనుమకొండ

పై లేఖకు జవాబు

మ॥ రా॥ శ్రీ రామారావు వకీలు హైకోర్టుగారి సముఖమునకు

ఆర్యా!

తమ లేఖను చదివిన ప్రత్యుత్తరము వ్రాయవలయునని మీరు లేఖయందు ప్రత్యుత్తరమిచ్చుటకై కోరిన విషయచర్చ బహిరంగ లేఖయందలి ప్రశ్నలకు జవాబొసంగుటకై అవసరము లేదు. కాని తాము తమ పేరు శ్రీరామారావు యని చెప్పుచున్నారు కాన తమ ప్రశ్నలకు జవాబిచ్చుచున్నాము.

మా సమాజము ప్రపంచ సృష్టినుండి కలదు. మా సమాజము జాతి మతమునకు సంవత్సరములతో లెక్కించ వలయునని గర్వించుచున్నాము. అనగా మా మతము ప్రపంచ సృష్టికన్న నింత తక్కువదనియు, లేక ఫలాని సంవత్సరమునుండి స్థాపింపబడినదనియు తెలుపజాలకున్నాము.

పైన సమాజమను పదమునకు వ్యాఖ్య చేయబడినది. అందుచే మా సమాజ నియమములు తెలుపుట యవసరమే. అయినను హిందూ మతముయొక్క నియమములపైన ఏ సమాజము నడచుచున్నదని విశదపరచుచున్నాము.

మా సమాజముయొక్క అధికారములు చాల విశాలము అయినవి. హిందూ సమాజ వ్యక్తి యెచటనున్నను, తాను హిందువునని చెప్పి యితర మతముల స్వీకరించ తలంచినంతమాత్రమున సమాజ అధికారమును తిరస్కరించి, అన్యాయించి యుండును. ఇంతకు పూర్వము ప్రత్యేకముగా హిందూ సమాజమను పదమునకు విశదపరచి ఆ పదమునకు ప్రత్యుత్తర సౌకర్యము కొఱకు చెప్పబడినది.

"మేమెటువంటి హిందువులము" అను ప్రశ్న ఉత్తరమిది. హిందూ శబ్దమునకు హిందూస్థానమునందు బుట్టి హిందూమత మవలంబించినవారియు, ఇతర మతముల దేవతల పూజించనివారియు, ఉన్నట్టివారు. ఈ వ్యాఖ్యవలన యీ ప్రశ్న ఉత్తరము దొరకుచున్నది. సామాజిక విషయముల వ్యక్తుల విషయముగ మార్చుట తగదు.

"మొకటి లేఖ అసత్య వాక్యములతోను, ద్వేష భావములతోను, నిండియున్నది" అని వ్రాసినారు. దానికి ప్రత్యుత్తరమిది. తాము అందలి విషయములు గ్రహించు కొనుటలో పొరపడితిరి. అందు సర్వసామాన్యముగ వ్యాపించినట్టి విషయములే వ్రాయబడినవి. వానిని గూర్చి తమ పక్షమున ప్రతివాదింప ఎవరైనను బహిరంగ లేఖ ద్వారా ప్రశ్నలు వేయుట కవసరము కలిగినది. ఏ విషయమైనను సంశయము కలిగి యున్నపుడు చర్చ ఆవశ్యకముగదా!

హిందూ సమాజముల ప్రసక్తమును హిందూమత నిబంధనలకు లోబడి యున్నది. ఇట్లు లేకున్న బహిష్కరింపబడును. అందుచే మాయొక్క ప్రసక్తమును గూర్చి విశదీకరించుట అనవసరము. కనుక పై విధముగ తమ ప్రశ్నలకు జవాబొసగబడినది. అందుచే తాము ఇంతకు పూర్వము వ్రాసిన బహిరంగ లేఖకు సమాధాన ప్రత్యుత్తర మిచ్చెదరని నమ్ముచున్నాము.

వస్త్రాలేరావు

[illegible]

గ్రామసమాచారములు

నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

కలరా వ్యాప్తము.

ఒక నెల దినములనుండి యిచ్చటి ప్రజల యొక్క ఆరోగ్యము చెడి నానాప్రకారముల బాధ నొందిన మాట నిజము. ఈ వ్యాధులనే ఒక రిద్దరు మృతి నొందిన నొందవచ్చును. కాని ఇటీవల అనుమానమేమియు గాన్పించుటలేదు. కొందరు వర్తకులు వారి స్వార్థపరత్వము వలన దూరప్రదేశములందున్న ఇతర వర్తకులకు జాబులు వ్రాసి నల్లగొండయందు కలరా వ్యాపించి యున్నదని భయపెట్టిరట. నిశ్చయముగా వారిట్లు చేసిన, వారెంతయో పొరబడిరని చెప్పవచ్చును. ప్రస్తుతము నల్లగొండ యందెట్టి వ్యాధిలేదు. అయితే సాధారణముగా ఆషాఢ శ్రావణ మాసములందుండు అజీర్ణము, బహిర్విరేచనము అంతటను గలవు. ఇచటను గలవు. విశేషమేమియు లేదు.

వర్షాకాలము పురపారిశుద్ధ్యము

రెండు కొండలమధ్య నుండుటచే నల్లగొండ విస్తీర్ణమందు మిక్కిలి తక్కువై ఇరుకుగా నుండుట తటస్థించినది. పాతదైన రాజమార్గము యొక్కటి తప్ప ఇతర మార్గములకు వీలులేదు. కొన్ని కొన్ని గొందులనుండి, ఏకకాలమున నొక్క మనిషికన్న ఎక్కువ పోవుటకు వీలుండదు. ముఖ్యముగా రాత్రి సమయములందును వర్షాకాలమున ఈ గొందులలో ప్రవేశించుట నరకములో ప్రవేశించుటయే. మునిసిపలు వారి లాంతర్లు రాజవీధిన, విశాలమగు ఏదో యొకటి రెండు గొందులందు, మనము పెద్దవారను కొనువారి గృహములముందు తప్ప, ఇరుకైన గొందులందు గాన్పింపవు. వర్షము కురిసినప్పుడు నీరునిలచి, అందు దుర్గంధము, క్రిమి కీటకాదులు బుట్టి మిక్కిలి గృహ్యముగా నుండును. ఇండ్లలోని కసువు ఇంటి ముందరనే యుంచుట మనము పలుతావులందు గాంచగలము, వీనికి తోడు పాకీవాడు సరిగా రాకుండుటవలన పాకశాలకు ప్రక్కనే ప్రాణముతీయు నంతటి దుర్గంధము బుట్టును. ఇంత అసహ్యముగానున్న గొందులందు పురపారిశుద్ధ్య సంఘాధిపతి మాత్రమెట్లు రాగలరు? కావున ప్రజలకు కొంత మాటిమాటికే పరిమళరయ్యలు. రాజవీధులందు ఉద్యానములు (చమన్) వృద్ధినొందుచున్నవన్న సంతోషమే గాని, సందుగొందులందుగల సంక్షోభము నెవ్వరు విచారించవలయును? ఆంధ్ర పత్రికలయందలి యొకమాసమున వ్రాయవలసినదే కాని, తెలుసును తెలుగు వార్తాపత్రికలలో నెత్త వ్రాసికొనిన నెవరు చూడవలయును?

సహకార సంఘము

ఈ సంఘమందున్న కార్య నిర్వాహకులు, అవ్వలు తాలూకదారు పోలీసు మొహమ్మదుగారలు మొదలుకొని తరువాత లెందరో తమకు సంఘమందుగల పదవులకు రాజీనామా నిచ్చుచున్నారని తెలియవచ్చినది. దీని కారణము స్పష్టముగా తెలియదు. సహకారసంఘ ప్రభావము [illegible] ఇటువంటి సంఘము వారికి కొన్ని లేవాదేవీ ప్రయోజనములు కలవని మాత్రము అనుకొనుచున్నాము. [illegible] ప్రోయమునే [illegible]

కలరా (గత్తర)

డాక్టర్ యస్. రామకృష్ణా రెడ్డిగారు

ప్రస్తుతము కలరా వ్యాధి అప్పుడప్పుడు పొడచూపి అనేకులు మరణించుచున్నారని మనము వార్తా పత్రికల మూలమున తెలిసికొనుచున్నాము. ఇట్టి వ్యాధివలన కష్టము కలుగకుండునటులై ప్రయత్నించుటకు ప్రతి మనుజుడును ప్రయత్నించవలసి యున్నది. చీకటి గాకమున్నె గృహమును భద్రపరచుకొనునట్లు వ్యాధి వ్యాపించక ప్రబలకమునుపే సాధ్యమైనంత వరకును మేల్కొనవలెనని వ్రాయుచున్నాను.

కలరా అనునది వ్యాధులలో నొకటి. చరిత్రాంశములను బట్టిచూడ ఈవ్యాధి క్రీ॥ శ॥ ౪ శతాబ్దమునకు పూర్వమునుండియే మన దేశమున నుండెనని తెలియుచున్నది. ఇట్టి వ్యాధి ఆసియా ఖండములో ప్రాచీన కాలమునుండి వచ్చుచుండుటచేతను, గొప్ప పట్టణములలో సంవత్సరాంతము ఉండుటచేతను "ఆసియాటిక్ కలరా" యని పేరు ప్రసిద్ధిచెందినది. పాశ్చాత్యులీ వ్యాధిపై అనేక గ్రంథములను వ్రాసి వారి దేశమునకు కలరా ఆసియా ఖండము నుండియే వచ్చెనని నిరూపించినారు. ఈవ్యాధిచే మానవులు రోజు దినమునకు చచ్చిపోవుదురు కనుక అది ఎట్లు కలుగునో, దాని వ్యాపన మెట్లో తెలిసికొనుట ఆవశ్యకము.

కలరా కారణము

క్రీ॥ శ॥ ౧౮౮౩ వ సంవత్సరమున పలువురు వైద్యులు నిజ కారణమును కనుగొనుటకు కృషి సలిపిరి. కాని ఫలము కాలేదు. ప్రొఫెసర్ కాక్ అను నొక జర్మను వైద్యుడు గ్రామాలలో ఈజిప్టు దేశమునందు కలరా నొక విధమగు క్రిమిచే కలుగుచున్న దని వెల్లడిచేసెను. పిమ్మట కలకత్తా పట్టణమునకు వచ్చి అమిత కృషి సలిపెను. ఈజిప్టు దేశమునందు కనిపెట్టిన క్రిమిని రోగులయొక్క మల మూత్రాదులయందును, వాంతి చేసుకొన్న పదార్థముల యందును చూపగలిగెను. ఈ క్రిమికి రూపమునుబట్టి "కామా బెసిల్లస్" (Comma Bacillus) అని పేరిడెను. ఈ క్రిములు యేయే మార్గముల మనుష్యుని దేహములోనికి వెళ్లుచున్నవి?

ఈ క్రిమి నోటిగుండా ఆహార పానీయములలో గాని మరితర వస్తువుల ద్వారా లోపల ప్రవేశించును. శరీరములో వాటికి అనుకూలమైన వేడిమి ఉండుటచేతను ఆహార పదార్థము లుండుటచేతను అతి శీఘ్రముగా అభివృద్ధియగును. దేహమునందు ప్రవేశించిన రెండు దినములనుండి ఐదు దినములలోగా రోగము [illegible] వ్యాధి చిహ్నములు కలుగజేయును. కొన్ని సందర్భములలో యంతకు ముందే దేహమున [illegible] క్రిములు [illegible] కొన్ని గంటలలోనే వ్యాధి చిహ్నములు పొడచూపును. ఇక రోగ చిహ్నములను ఉపచారములను తెలిసికొనవలెను. క్రిములు [illegible] వ్యాపన [illegible] మెట్లో ఆలోచింపవలెను.

రోగ చిహ్నములు

సాధారణముగా రోగ చిహ్నము లిట్లు గోచరించును.

మొదట కడుపులో నొప్పి హఠాత్తుగా ప్రారంభించును. తరువాత పలుచని విరేచనములు కలుగును. అంతకు ముందు తినిన అన్నము పాలుమొదలగునవి దానిపైన నప్పుడప్పుడు నీరుగా వాంతియగును. ఇట్టి అగచాటు కలుగునట్టి భేదులు వాంతులు అనేక పర్యాయము లగును. వీనిచే శరీరము నీరసము నొందును. కాళ్లు పిక్కలు నొప్పిపట్టును. రోగి పడకనుండి లేవజాల కుండును. దేహము యొక్క ఉష్ణము తగ్గును. ముఖ్యముగా శరీరముయొక్క లోపలి మరియు వెలుపలి ఉష్ణమునకు చాల భేదము నుండును. కడుపు లోపలికి యీడ్చుకొని పోవును. కండ్లు చెక్కిళ్లు గుంటలు పడును. స్వరూపము మారును. మూత్ర విసర్జనము తగ్గును, లేక పూర్తిగా నిలిచిపోవును. దాహము హెచ్చగును. శరీరమంతయు చల్లగానుండి జిగటవంటి చెమట పట్టును. కంఠధ్వని తగ్గును.

ఒకొక్కప్పుడు రోగికి పైగుణములు లేకుండనే కలరా సంభవింప వచ్చును. కొందరు రోగులు బలముకల వారగుటచేత వారు పడకపై పడుండక పలు పలు ఇతరులతో కలిసిమెలిసి యిట్లు చేయుటవలన రోగము ఇతరులకు వ్యాపించుచున్నది. కనుక రోగులను వెలుపల వెళ్లనియ్య రాదు.

ఉపచారములు

కలరా అమ్మవారని తలచి మేకలు ఎద్దు పశువులను బలిగా ఇచ్చిన తగ్గును. తమ ప్రాణ రక్షణార్థమై మూర్ఖత్వము వహించి హింస సలిపిన పాపమునకు పాలు పంచుకొనుటే కాని ఎలాంటి మేలు కలుగదు. నిజముగా తమ ప్రాణము అమూల్యమైన వస్తువని తోచినచో ఇక చెప్పబడు పద్ధతుల ననుసరించిన తప్పక కలరా రానేరదని చెప్పుచున్నాను.

చికిత్స వీలైనంత త్వరలో ప్రారంభింప వలయును. రోగి కలరాచే బాధ పడుచున్నాడని తెలియగానే ఆరోగ్య అధికారికి నివేదింప వలయును. సమర్థుడైన వైద్యుని యొద్దనుండి ఔషధమును పుచ్చుకొన వలయును.

రోగిని పడకనుండి లేవనియరాదు. మల మూత్రాదులు తీసి వేయుటకు ప్రత్యేక పాత్ర లేర్పరచ వలయును. ఆహార పదార్థములు ఇచ్చుటకుకూడ పాత్రలు వేరుగా నుంచవలయును.

మరిగి చల్లారిన నీటిలో కొంత శుద్ధిపరచిన ఉప్పువేసి దాహమునకు త్రాగించుట మంచిది. సోడా గ్లూకోసు వంటి బల పదార్థములుగాను మరియు ద్రవ పదార్థములుగా నుండు వస్తువులను ఆహారముగా నియ్యవలెను. కడుపు నొప్పికొరకు వేడి గుడ్డచే కాపడము నియ్యవలెను. దేహము చల్లబడుచున్నచో వేడి సీసాలలో వేడి నీరు నింపి కాళ్లయొద్దను ఇరు ప్రక్కలను పెట్టుటచే ఉష్ణము హెచ్చును. విరేచనములు అధికముగా యగుచున్నచో [illegible] ముత్తమమని సరిగించవలెను. ఓపిక యున్నచో గాని మూత్రము పూర్ణముగాని తెరలు నాలుగు గంటల కొకసారి పరిశీలించుచుండవలెను. దినమునకు రెండు మూడు పర్యాయములైనను [illegible].

ఆరోగ్య శాఖవారు ఉపచారమునకు అనేక సౌకర్యములు కల్పించినారు. కలరా ఇంజక్షన్ మరియు ఇతర సూచనల ద్వారా వ్యాధిని దూరముచేసి మానవులకు ఆరోగ్యమును ప్రసాదించుచున్నారు. కనుక ఎల్లరు వారి సహాయమును పొందవలయును.

ముద్దులకు హద్దు

అమెరికా ఖండములోని [illegible] పట్టణములోని మేజిస్ట్రేటు గారొక వింతయైన తీర్పు చేసిరి.

స్త్రీయొక్క యిష్టమునకు వ్యతిరేకముగా పురుషుడు పదిమందిలో ముద్దు పెట్టుకొనవచ్చుననియు అట్టి చర్య నేరము కాదనియు తీర్పు చెప్పిరి. ఏ దేశములోను ఇట్టి వింతైన తీర్పు చెప్పలేదని డెయిలీ హెరాల్డు పత్రికాధిపతి వ్రాయుచున్నారు.

నవనాగరిక ప్రపంచమునందలి బట్టి చూడగా యీ ముద్దు ముచ్చటలు ఎంతవరకు అనుమతింపబడుచున్నవి? దొంగతనముగా పైబడి హెచ్చరించిన నేమి, దొంగతనముగా పెట్టుని మనసిచ్చిన మగవాడు ముద్దిడిన నేమి, [illegible] అవివాహితయగు స్త్రీయొక్క యిష్టము లేకుండ బలాత్కరించి ముద్దు పెట్టుకొన్నచో వానికి అమెరికా దేశములో దేశాంతర ప్రవాసమే శిక్షగా విధింపబడుచుండెను. ఒకవేళ యువతి స్త్రీయొక్క యిష్టముతోనే ముద్దు పెట్టుకొన్నచో జరిమానా శిక్షమైనను విధింపక విడుదల చేయుదురు.

న్యూయింగ్లండు పట్టణములో ౧౭వ శతాబ్దములో ఏ మగవాడైనను స్వంత భార్యతోనైనను చాటుగా ముద్దులాడవలెను గాని పదిమందిలో పెదవి కరచితే పట్టుకొని బహిరంగ కొరడాలు వేయుదురట. న్యూయార్కు పట్టణములో యున్నప్పుడొక ప్రధానమగు రైలు స్టేషనులలోను మరికొన్ని చోట్లను ముద్దులాడుట మరియాద కాదని నిర్బంధముగా నిషేధింపబడినది. ఫ్రాంసు దేశములోనే ఒకటి రెండు సంవత్సరముల క్రిందట ఒకను నగరములోని మ్యాజిస్ట్రేటు కేసులు విచారించుచో [illegible] భార్యనుబట్టి బజారులో భర్త ముద్దులాడెను. ఇది న్యాయము కాదని జరిమానా వేయుటయైనది. ముద్దు ముచ్చటలకు చోటు మాకున్న సుఖమునందుట ధర్మము. లేనిచో అది హద్దుమీరిన ముచ్చటే. (ఆంధ్ర)

పండిత నెహ్రూగారు

అసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శింప పండిత మోతీలాలు నెహ్రూగారు, మైసూరు రాష్ట్రమునుండి భారత దేశపు రాజకీయ విషయముల నూర్చి చర్చింప నుద్దేశము గాదనియు, కాంగ్రెసు రాజకీయ రంగమును వదలెదనని [illegible] తెలుపుచు [illegible].

సులోచనములు



మన దేశములో కంటి జబ్బులు చాలా హెచ్చుగా ఉన్నవి. ఆ జబ్బులకు సరియైన చికిత్స చేయించుకొనవలెను.

అవి మా యొద్ద పరీక్షించి తగిన సులోచనములు ఇవ్వబడును. ఏ రోగమునకైనను శాస్త్రోక్త ప్రకారము సులోచనములు సిద్ధముగా దొరకును.

ఫ్యాషన్ సులోచనముల కంపెనీ,

కెమిస్టు స్ట్రీటు, సికింద్రాబాదు.

ఆరోగ్యమునకు

"ఇవియూస్ కంపెనీ"

సుఖసంకట వ్యాధులు



గనోరియా, మేహరోగములు, సకల విధమైన మూత్ర వ్యాధులు ...

అన్ని చోట్ల దొరుకును.

సికింద్రాబాదు

హైదరాబాదు.

విత్తనములు



మొలకలు

టమాటో

... కోసు, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, ... బెండకాయ ఇతర కూరగాయల, పుష్ప విత్తనములు మరియు మొలక ... వృక్షముల ... తోటలు వేయు విధములు తెలుపబడును.

... టమాటో వ్యవసాయ నిపుణుడు

... హార్టికల్చరల్ ఇన్‌స్టిట్యూట్,

... సమీపమున.

... కెమిస్టు స్ట్రీటు, సికింద్రాబాదు.

పిండిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ పత్రిక	,,	0-1-0
పావలాలు (చిత్రకథలు)	,,	1-0-0

ములుగు వెంకటరమణయ్య,

ఖమ్మంమెట్టు (నిజాం).

R. & Co.,

Residency Bazars,

Hyderabad Dn.

All electrical works done by expert electricians.

Wiring Contractors.

Rewinding A.C. & D.C. Motor Ceiling Fans. Motor Cars Dynamo Armatures. Wiring for any make of cars.

Batteries charging day and night. Batteries repairs undertaken and also replacing plates and separators.

Motor repairing, Overhauling and painting are also undertaken.


WE STOCK

Royal Card tyres and tubes at best discounts.

We earnestly solicit your enquiries especially for articles mentioned on these sides.

We undertake to satisfy you.

హైదరాబాదు.



డీ'స్నేన్ గారి గృహౌషధశాల

... ఔషధములు ... బాధలు ... జిల్లాలయందు ఏజెంట్లు కావలయును.

పి. పి. రాజ్ అండు కో.

... హైదరాబాదు (దక్కన్)

అమృతాంజనము.

అన్ని నొప్పులకు ...

అమృతాంజనము

డిపో

బొంబాయి

గోలకొండ పత్రికలో మీ ప్రకటనలు వేయించి

లాభము పొందుడు

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
శాలిబండా హైదరాబాదు, దక్కన్.
సంవత్సరమునకు చందా రు. ౩-౦-౦
అర్ధసంవత్సరమునకు ,, ,, ౧-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prtahapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.